


''పెళ్ళంటే మాటలా!''

''కాదు మంత్రాలు''

''చమత్కారాలు మిరియాలా''

''కాదు జీలకర్ర బెల్లం''

''అరేయ్! పెద్దదాన్ని మీ అమెరికా అంత ఆలోచన లేకపోయినా తెలుగింటి దానిగా నాకు తోచింది నేను చెబుతున్నాను. కాస్త చెవిన బెట్టండిరా ఏడురోజుల్లో ఏం ఏడుస్తాడురా వాడొచ్చి'' అంది పూర్ణ కుంభం చిన్న మనవడు సాకుతో

''అమ్మమ్మా! నీవేం ఆందోళనపడకు. అన్నయనుకున్నట్లు వస్తాడు. వచ్చిన రోజే అమ్మాయిని చూస్తాడు. రెండో రోజు నిశ్చయతాంబూలం, మూడో రోజు పెళ్ళిపిలుపులు, నాలుగో రోజు పెళ్ళి, ఐదో రోజు వ్రతం, ఆరోరోజు అది, ఏడో రోజు ఏడు కొండలు. ఆ తర్వాత జంట పిట్టలు విమానంలో''

''అమ్మాయేదిరా!!''

''ఇంటర్‌నెట్లో ఏడుగురు అమ్మాయిల్ని చూశాడు. ఆ ఏడుగురు కృష్ణా ఒబెరాయ్‌లో ఏడుగదుల్లో వుంటారు. మనవాడ రాగానే గదుల్లో దూరతాడు. ఏ గదిమది దోచుకుందో చెబుతాడు. అప్పుడు మనందరం వెళ్ళి ప్రధమాక్షింతలేయాలి. అదీ అన్నయ్య చెప్పిన కార్యక్రమ వివరం'' అమ్మమ్మతో బాటు అందరు వింటుండగా చెప్పాడు సాకు

***

''ఏడుగురిలో ఏ ఒక్కరూ నచ్చలేదటా! నేనంటూనే వున్నా...'' అంది పూర్ణకుంభం చివరి మాటలు మింగేస్తూ.

''అమ్మమ్మా! ఒక్కమాట చెప్పు, అన్నయ్య పెళ్ళి అవ్వాలనుందా లేదా''

''అదేవిట్రా! ముక్కోటి దేవతలకు మొక్కుతునే వున్నా వాడనుకున్నట్లుగా అనుగ్రహించమని. ఏడీ వాడు. అలవాటుపడి హోటల్ గదులన్నీ వెతుకుతున్నాడా ఏం'' అంది పూర్ణ కుంభం.

''అమెరికా నుంచి వచ్చినంత తేలికనుకున్నావా-హైదరాబాద్ రోడ్డు మీద కారు కదిలి రావడమంటే అదిగో ఏకంగా ఓ అమ్మాయిని వెంటబెట్టుకునే వస్తున్నాడు'' కేకేశాడు సాకు

ఆ కేకకు అందరూ ఒక్కసారిగా హాల్లోకి వచ్చారు.

''థాంక్స్ టు ట్రాఫిక్‌జాం!'' అన్నాడు గోకు సంతోషంతో ఎగిరి గంతేసి గాల్లోకి పిడికిలి విసురుతూ.

''ఎందుకో'' అర్థంకానట్లు అడిగారు అందరు.

''ఆ ట్రాఫిక్‌లో కారుకదిలేట్లు లేదు. డ్రైవర్ స్టీరింగు మీద నిద్రోతున్నాడు. చికాకుతో అద్దం తీసి పక్కకు చూశా. పక్కనే ఆటోలో ఓ అమ్మాయి. పలకరించా, పరవశించా'' చెప్పాడు గోకు.

''ఏమని పలకరించావో చెప్పవూ'' అడిగింది పూర్ణకుంభం.

''ఆటోలో హెలమెట్ పెట్టుకొస్తున్నారేంటండీ అని'' చెప్పాడు గోకు.

''బాంబు పేలినా బ్రిడ్జి కూలినా కనీసం మొహం చూసైనా గుర్తు పడతారని చెప్పిందా'' అంది పూర్ణకుంభం.

''టోఫెల్ టెస్టు రాసొస్తుంటే స్కూటర్ చెడిపోయిందట. దారిలోర మెకానిక్ దగ్గర వదిలేసిందట'' అందరినీ గమనిస్తూ చెప్పాడు గోకు.

''హెరిడిట్రీ ఫ్యామిలీ హిస్టరీ తెలుసుకున్నావా'' అడిగాడు పోలీసుబావ.

''సంతోషించండి. వెంట తీసుకొచ్చింది అమ్మాయినే. అబ్బాయిని కాదు. లోపలికి రానీండి'' అంది అక్కయ్య.

***

''ఇంకా హెల్‌మెట్ అలాగే వుంచుకున్నావేం. శ్రీకృష్ణదేవరాయల ముందు తెనాలిరామలింగడు నెత్తిమీద కుండబెట్టుకున్నట్లు. అసలు వాడు నీ మొహం చూశాడా లేదా'' అంది పూర్ణకుంభం అమ్మాయితో. చిన్నగా హెల్‌మెట్ తీసి జుట్టు సవరించుకుంది అమ్మాయి.

''ఓసినీ గీకు నువ్వటే'' అంది అక్కయ్య ఆశ్చర్యంగా.

''మా పక్కింటి ఆనందనందనం గారమ్మాయి గీతాకుమారివి కదూ'' అన్నాడు పోలీసుబావ.


''అవును మన పక్కింటమ్మాయని నాకిప్పుడు తెలిసింది. పెళ్ళికూతురుగా మీకు అనిపించలే, కనిపించలేదన్నమాట'' అన్నాడు గోకు.

''ఎంత చిత్రం చేశావయ్యా నవనారసింహయ్యా'' అంటూ ఇష్టదేవతా వందనం చేసింది పూర్ణకుంభం.

***

పెళ్ళిపందిరి కళ కళలాడుతోంది.

''అన్నీ బాగానే వున్నాయిగానీ గోకు వెడ్స్ గీకు ఏంటండీ. వాళ్ళపూర్తి పేర్లు రాయొచ్చుగా'' సుత్తివీరభద్రరావు అంశలో మొగిందో గొంతు.






## ఆరుగురు పద్మశ్రీలు... ఒక ఊర్వశి...

నందమూరి, వాణిశ్రీ జంటగా వచ్చిన నవశక్తి వారి జీవిత చక్రం సినిమాకు చాలా విశేషాలున్నాయి. ఈ చిత్రానికి ఆరుగురు పద్మశ్రీలు, ఒక ఊర్వశి పనిచేశారు. ఊర్వశి శారద అయితే, ఆ ఆరుగురు పద్మశ్రీలు నాగయ్య, నందమూరి, రేలంగి, ఘంటసాల, శంకర్ - జైకిషన్. అలాగే పార్లమెంటు సభ్యుడు జగ్గయ్య ఇందులో అతిధి పాత్ర పోషించారు. నవశక్తి సంస్థ అంతకుముందు తీసిన నిండుసంసారం చిత్రంలో అనిత, జయకృష్ణలను పరిచయం చేశారు. జీవితచక్రంలో వాళ్ళ వాణిశ్రీ చెల్లెలుగా రాజకుమారి అనే అమ్మాయిని పరిచయం చేశారు. తాశిల్దార్, చెంచులక్ష్మి, భాగ్యలక్ష్మి, బాలనాగమ్మ చిత్రాల్లో నటించిన కమలాకోట్నీస్ ఈ సినిమాలో మళ్లీ కనిపించింది. పాటలు అద్భుతంగా వున్నా సినిమా పెద్దగా ఆడలేదు.

''ఏదో పిల్లల ముద్దుపేర్లతోనే యీవేడుక ముద్దుగా వుంటుందని. సరే మీ యిష్టం ఇంటి పేర్లతో సహా గౌరవిద్దామంటారా'' జవాబు చెప్పింది సుత్తివేలుని బోలిన కంఠం.

''అదేదో అఘోరిస్తే బావుండేదిగా, నీ మొహం మండా''

''వారు 'పంచముడతల' వారు వీరు 'పైట చెంగుల' వారు ఇక్కడే ముడేసినట్లుంటుందేమో'' అన్నాడు సుత్తివేలు.

''ఆ సంగతి ముందే చెప్పేడవచ్చుగా నేచురల్‌గా వుంటుందని నామతో మొహం కడుక్కునే నీచపు వెధవా'' పేలింది సువీభరా.

''అక్కడ సగం పెళ్ళయిపోయింది. ఇక్కడ మీగోలేంటి'' అంటూ వచ్చాడు పోలీసు బావ.

''ఏదో మగపెళ్ళివాళ్ళం. ఆడపెళ్ళివాళ్ళని సరదాగా ఆట పట్టిద్దామని. నా కెందుకో ఆ ఆటంటే మహా యిష్టం'' అన్నాడు సువీభరా.

''ఓహో అలాగా! నువ్వే విధంగా మగపెళ్ళి వాళ్ల వాడివో కొంచెం చెప్పు''

''నేను చెప్పే ముందు నువ్వెవరో పరిచయం చేసుకో– మీసాలతో చెవులు శుభ్రం చేసుకునే మొహం నువ్వూనూ''

''అటూ ఇటూ సంబంధం లేకుండా వచ్చి తిన్నంత తిని పెళ్లిళ్ళలో కలతలు రేపే నీలాంటి వాళ్ళను పట్టి, కట్టి, కొట్టిపెట్టి, కొట్లోకి నెట్టే కట్టెలవాణ్ణి'' చెప్పాడు పోలీసుబావ.

''ఇప్పడంతా గ్యాసు బండే నీ కట్టెల వ్యాపారం సిటీలో ఏం సాగుతుందని వచ్చావు, నీ మొహం మండా''

''ఇదిగో, యిలా'' అని వెనక వున్న లాఠీతీసి పిక్కల మీద నాలుగు పీకాడు పోలీసుబావ. కాల్చిన కడ్డీతో వాతపెట్టినట్టుగా వుండడంతో గావుకేక పెట్టాడు. సువీభరా. వెంటనే నోట్లో గుడ్డకుక్కి బయటికి తీసికెళ్ళి వ్యాన్లో పడేశారు. సివిల్ డ్రస్సులో వున్న పోలీసులు.

***

''పెళ్ళికొచ్చి పోలీసు డ్యూటీ ఏంటి బావగారూ'' అన్నాడు సాకు

''మొత్తం అటువంటి వాళ్ళు యిరవైమంది వచ్చారీపెళ్ళికి కావాలంటే వ్యాను దగ్గరికెళ్ళి లెక్క చూసుకో'' అన్నాడు పోలీసుబావ.

''చూడక్కర్లే – కానీ ఒకటి తక్కువ''

''వుండ కూడదే''

''కూడదు. కానీ ఆ ఒక్కడు యీ పెళ్ళికొచ్చిన వంట బ్రాహ్మడు. ఇదిగో ఇతను''

''కాకూడదే''

''సార్! నేనింతకు ముందు మీ లిస్టులో వాణ్ణే కాని మారి మంచి వాణ్ణయి వంటలు చేసుకుంటూ బతుకుతున్నా'' చెప్పాడతను.

''సరే! ఆ వ్యాన్లో వున్న అందరికీ భోజనం పెట్టి పంపించు'' అన్నాడు పోలీసు బావ.

***

''అబ్బాయి గోకులపతీ! నిన్ను మెచ్చుకుంటున్నానయ్యా! బెర్ముడా షార్టు వేసుకుని పీటల మీద కూచుంటాననకుండా మంత్రాలు చదివే బ్రహ్మగారితో యింగ్లీషు మాట్లాడకుండా సంప్రదాయ బద్ధంగా నవ్వులే మంగళ వాయిద్యాలన్నట్లుగా జరిగించుకున్నావ్'' అన్నాడు ఆనందనందనం గారు.

''అంతా మా అమ్మమ్మ చలవే'' చెప్పాడు గోకు.

''ఇంటిపక్క అబ్బాయైనా అల్లుడుగారనాలండోయ్'' అంది పూర్ణకుంభం నవ్వుతూ

''అమ్మమ్మా! ఈసారి మాత్రం నువ్వు ఎర్పోర్టుకి రావాల్సిందే'' అన్నాడు గోకు.

''తెలుసుకదరా! విమానాన్ని కిందనుంచి చూసినా–నా కళ్ళు తిరుగుతాయి కాళ్ళు తత్తర పడతాయి'' అంది పూర్ణకుంభం.

''నీకెందుకు విమానం కనబడకుండా నేను చేస్తాగా'' అన్నాడు గోకు.

''అన్నయ్యా! విమానాశ్రయంలో విమానం కనబడకుండా చేస్తానంటావేం. అమ్మమ్మ కళ్ళు తిరగడానికి విమానం బొమ్మచాలు'' అన్నాడు సాకు గీకు నవ్వుతూ చూసింది.

''మరీ అంత కాదులేరా'' అంది పూర్ణకుంభం.

''చూశావా! అమ్మమ్మకు పౌరుషం పొడుచుకొచ్చింది గీకొదిన నవ్వడంతో'' అన్నాడు సాకు

''నాకూ నా మనవరాలికీ పొరపొచ్చాలు పెట్టకురా'' అంది పూర్ణకుంభం.

***

''అమ్మమ్మా! అసలు సంగతి అడగడం మరిచిపోయా మొన్న జరిగిన ట్వంటీ ట్వంటీ క్రికెట్ చూశావా'' అన్నాడు గోకు.

''చూశావా ఏంటన్నయ్యా! నీవు కసి తీర్చుకోవాలంటే నీ బౌలింగులో ఐదు సిక్సర్లు కొట్టిన వాడి మీద తీర్చుకోవాలి. లేకపోతే ఎవరోస్పిన్నర్ని ఎంచుకోవాల్సింది. మధ్యలో నేనేం చేశానయ్యా బంతేసి ఆకాశంలోకి చూసే శిక్ష నాకు వేశావు ఓవర్లో ఆరుసార్లు అని బ్రాడ్ యువరాజ్‌తో అన్నాడని జోకేసింది కూడా'' అన్నాడు సాకు

''అమ్మమ్మా! నిన్ను ఇంగ్లండ్ తీసికెళ్తా ఆ బౌలర్‌కే నీ జోక్ చెబుదువుగాని'' అన్నాడు గోకు.

''అమ్మో! విమానం! అయినా సరే అమ్మమ్మని ఇంగ్లాండ్ టీంలో ఆడిస్తానంటే తప్పకుండా వస్తుంది'' అన్నాడు సాకు

''ఆఁవస్తా! యువరాజ్‌కి మాత్రం నేనే బౌలింగ్ చేస్తా అరేయ్! ఈ లోపులో నన్ను రాంచీ తీసికెళ్తే రెండు లీటర్ల పాలు తాగించి ధోనీని ముద్దుపెట్టుకుని రావాలనుందిరా'' అంది పూర్ణకుంభం.

''నువ్వు సరేనన్నావంటే కప్పు తెచ్చిన అందరిళ్ళకీ వెళ్లామంటుంది ఆలోచించుకో'' అన్నాడు సాకు

***

ఎర్‌పోర్ట్‌లో వీల్ ఛైర్ మీద చలాకీగా వుంది పూర్ణకుంభం ఎందుకంటే కపిల్‌దేవ్ కనిపించాడు. మాట్లాడించి మురిసిపోయింది. దేశానికి పేరు తెచ్చినవాడివి నీవు నాకు దండం పెట్టడమేంటని వచ్చీరాని హిందీలో అంది. ''మన దేశంలో ఎవరేం చేసినా తల్లి ఆశీస్సులతోనేగా'' అన్నాడు కపిల్‌దేవ్.

***

లోపలకి వెళ్ళబోతున్న గోకు చెవిలో ఏదో అన్నది పూర్ణకుంభం. గోకు పడిపోతుంటే గీకు పట్టుకుంది. తేరుకుని లేచి అమ్మమ్మకు పాదాభివందనం చేశాడు గోకు. అందరూ బాన్‌వాయేజ్ అన్నారు.

***

''కపిల్‌దేవ్‌తో ఏం మాట్లాడావే'' అడిగాడు సా.కు.

''గోకు రికార్డు చేసి సీడీ పంపిస్తానన్నాడులేరా'' అంది పూర్ణకుంభం.

''అవునూ అన్నయ్య చెవిలో ఏం చెప్పావే కళ్ళు తిరిగి పడిపోయాడు నీకు విమానం కనిపించినట్లు'' అడిగాడు సాకు

''కృష్ణ ఒబెరాయ్, ఏడు గదులు, ట్రాఫిక్‌జాం ఆటోలో హెల్‌మెట్ అంతా ఏం లేదు. పక్కింటి అమ్మాయితో వాడికి ముందునుంచే వున్న ప్రేమ నాకు తెలుసన్నానురా''

''అమ్మఅమ్మమ్మా!'' ఆశ్చర్యపోయాడు సాకు. *

## పెద్దలు మారాలి వెనుక పెద్ద కథ



మాతా పిక్చర్స్ పతాకంమీద అంతా మహిళలే సారథ్యం వహించి నిర్మించిన చిన్నారి పాపలు చిత్రం ఒక మోస్తరుగా ఆడింది. దానికి సావిత్రి దర్శకురాలు. వీరమాచినేని సరోజినీ మధుసూదనరావు, ఆదుర్తి కామేశ్వరి బాల, సావిత్రి ఈ సంస్థలో ప్రధాన భాగస్వాములు. మిగతా భాగస్థులతో పొసగక సావిత్రి తప్పుకోవడంతో మాతా పిక్చర్స్ సంస్థ రెండో చిత్రం పెద్దలు మారాలి ఆరంభించింది. ఈ రెండో చిత్రానికి దర్శకుడు వి. చంద్రశేఖరరెడ్డి. ఆదుర్తి శిష్యుడు. అప్పటికే తన తొలిచిత్రం అనూరాధ చేస్తున్నాడు. మాటలు, పాటల రచయిత్రిగా రామలక్ష్మి ఆరుద్రను తీసుకున్నారు. కానీ, భాగస్థులమధ్య విభేదాల కారణంగా ఆ సినిమా మధ్యలోనే ఆగిపోయింది. తరువాత ఎప్పుడో డి.ఎల్. నారాయణ దాన్ని పూర్తిచేశారు. ఈ సినిమాలో మొదట నాయకునిగా అనుకున్నది హరనాథ్‌ను. కానీ, చివరికి అందులో హీరోగా వేసింది కృష్ణ. అలాగే ఈ సినిమాలో ప్రధాన పాత్ర ఒక పసివాడిది. దానికి ముందుగా అనుకున్నది అక్కినేని కుమారుడు నాగార్జునను. పత్రికలకు విడుదల చేసిన ప్రచార వార్తల్లో ఆ పిల్లవాడి పేరు మాస్టర్ అక్కినేని అని వేశారు. నాగార్జునమీద ఔట్‌డోర్‌లో ఒక పాట కూడా తీశారు. సుశీల పాడిందా పాట. కానీ, సినిమా ఆగిపోయింది. తరువాత డి.ఎల్. ఆరంభించినపుడు ఎందుకనో నాగార్జున కొనసాగలేదు. చివరికి ఆ వేషం పాపం పసివాడు మాస్టర్ రాము చేశాడు. డి.ఎల్. నారాయణ పూర్తిచేసిన ఆ సినిమా పేరు పెద్దలు మారాలి.